

ఆటపాటలతో సంతోషం



సుల్తానాబాద్‌రూరల్‌: బతుకమ్మ పండగ వచ్చిందంటే కాలేజీలో, ఇంటి వద్ద బతుకమ్మ ఆటపాటలతో అందరితో ఆడుకోవడం చాలా సంతోషంగా ఉంటుంది. బతుకమ్మను అందంగా పేర్చేందుకు ముందుంటా. సద్దుల బతుకమ్మ ఘనంగా జరుపుకుంటాం. – నోముల భావన, డిగ్రీ విద్యార్థిని, కాట్నపల్లి

చాలా హ్యాపీగా ఉంటుంది



రామగుండం: గతంలో మా నానమ్మ వాళ్లు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకునేవారని చెప్పేవారు. సంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో బతుకమ్మను కొలిచేవారంట. స్నేహితులతో కలిసి బతుకమ్మ ఆడుతుంటే చాలా హ్యాపీగా ఉంటుంది. – అక్షర, బీటెక్ స్టూడెంట్, రామగుండం

సద్దుల బతుకమ్మకు పుట్టింటికి..



రామగుండం: ఏటా సద్దుల బతుకమ్మకు మా తల్లిగారి ఇల్లు రామగుండం వస్తా. అందరూ కలవడంతో సద్దుల బతుకమ్మ వేడుకలు సంప్రదాయబద్ధంగా నిర్వహించుకుంటారు. సద్దుల బతుకమ్మతో పాటు పెళ్లికి ముందు నా స్నేహితులను కలవడం కూడా పండుగలా అనిపిస్తుంది. – జక్కనబోయిన జ్యోతి, కరీంనగర్

క్లుప్తంగా

మున్నూరుకాపు సంఘం కార్యవర్గానికి సన్మానం



సన్మానిస్తున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

ధర్మారం: మండలంలోని మున్నూరుకాపు సంఘం మండల కార్యవర్గాన్ని ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ సన్మానించారు. మండల సంఘం కార్యవర్గ సభ్యులు శుక్రవారం ధర్మపురిలోని క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్‌ను కలిశారు. ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శి గందం మల్లయ్య, అశనవేని రాజ్‌కుమార్‌తో పాటు కార్యవర్గాన్ని లక్ష్మణ్‌కుమార్ సన్మానించారు. సంఘం సలహాదారుడు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొత్త నర్సింహం, గౌరవ అధ్యక్షుడు మాజీ వైస్ ఎంపీపీ నార ప్రభాకర్, మండల సంఘం నాయకులు సోషల్ మీడియా ఇన్‌చార్జి రాసూరి రాజేందర్ పాల్గొన్నారు.

కోర్టు భవనం పరిశీలన



భవనాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో గంగయ్య

ఓదెల: ఓదెల గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన కోర్టు సముదాయం భవనాన్ని పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య శుక్రవారం పరిశీలించారు. పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించడం కోసం, అందరికీ అందుబాటులో న్యాయం కోసం ప్రభుత్వం ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాల ప్రజల కోసం ఓదెలకు కోర్టును మంజూరు చేసింది. అయితే మండల కార్యాలయాల సమీపంలోని బిల్డింగును కోర్టు ఏర్పాటు కోసం అనుమతి ఇచ్చిందని, సౌకర్యాల పరిశీలన కోసం వచ్చినట్లు ఆర్డీవో పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ యాకన్న పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు పరిశీలన



పనులు పరిశీలిస్తున్న అధికారి సతీశ్‌కుమార్

మంథని: మండలంలోని దుబ్బపల్లి గ్రామంలో డివిజనల్ పంచాయతీ అధికారి సతీశ్‌కుమార్ పర్యటించారు. పారిశుధ్య పనులు పరిశీలించి పలు సూచనలు చేశారు. నిరంతరం ఇంటింటా చెత్త సేకరణ చేయాలన్నారు. ఇంటి పన్ను వసూలు వందశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి రేణుకాతో పాటు తదితరులు ఉన్నారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ రమ

మంథని: మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు గంగాపురిలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ ప్రారంభించారు. మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ మనోహర్, పాలకవర్గ సభ్యులు కుర్ర లింగయ్య, నాగేంద్ర ఉన్నారు.

ఎమ్మెల్సీ బరిలో ఉంటా.. అవకాశమివ్వండి

పెద్దపల్లిరూరల్‌: శాసనమండలి ఎన్నికల్లో తనకు అవకాశమిస్తే ప్రజలకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం పెద్దపల్లి బార్ అసోసియేషన్ సభ్యులతో సమావేశమై మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే పెద్దపల్లి ప్రాంతంలో అనేక అభివృద్ధి పనులు చేశానని అన్నారు. పెద్దపల్లి–మంథని మార్గంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి తన హయాంలోనే నిర్మించారని అన్నారు. తనను ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపిస్తే జిల్లా కేంద్రంలోనే అందరికీ అందుబాటులో ఉండేలా జిల్లా కోర్టు నిర్మాణానికి సహకరిస్తానని తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లకిడి భాస్కర్, ప్రధానకార్యదర్శి శ్రీనివాస్‌తోపాటు సత్యనారాయణరెడ్డి, మల్లారెడ్డి, రవి, హనుమాన్‌సింగ్, రమేశ్, గణేశ్, అశోక్, బీజేపీ నాయకులు రాంసింగ్, సదానందం, శ్రీనివాసరావు, సమ్మయ్య, దిలీప్, కుమార్, రాజవీరు, ఫహీం తదితరులు పాల్గొన్నారు.



జ్యోతినగర్: బజరంగ్ యూత్–హిందూవాహిని



పెద్దపల్లిరూరల్: అప్పన్నపేటలో..



ఎలిగేడు: గాయత్రిదేవి రూపంలో అమ్మవారు



కాల్వశ్రీరాంపూర్ : ఊశన్నపల్లెలో..



సుల్తానాబాద్: జవహర్‌నగర్‌లో పూజలు



రామగుండం: శ్రీగజానన యూత్ మండపంలో..

దుర్గామాతకు ప్రత్యేక పూజలు

రామగుండం: పట్టణంలోని జెన్‌కో గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన మండపంలో శుక్రవారం శ్రీదుర్గామాత గాయత్రిదేవి అవతారంలో దర్శనమిచ్చారు. మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు.

సుల్తానాబాద్: పూసాలలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని మార్కండేయ ఆలయ కమిటీ చైర్మన్ నీలయ్య నిర్వహించారు.

ఎలిగేడు: మండలంలో కొలువైన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం దుర్గామాతకు పూజలు నిర్వహించారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేటలో మాతా యూత్ ఆధ్వర్యంలో పూజలు చేశారు.

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంలోని సీతారామలయంలో, హరిహర క్షేత్రంలో, ఊశన్నపల్లె కోదండ రామాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు లలితాపారాయణం చేశారు.

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి రోడ్ లోని బజరంగ్‌దల్ యూత్–హిందూవాహిని మండపంలో భక్తులు పూజలు చేశారు.

కళాశాలల్లో బతుకమ్మ వేడుకలు





పెద్దపల్లిరూరల్: మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో, గాయత్రీ డిగ్రీ, పీజీ కాలేజీలో బతుకమ్మ వేడుకలు



పెద్దపల్లిరూరల్: ట్రినిటి కళాశాలలో..



రామగిరి: బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని విద్యాసంస్థల్లో శుక్రవారం తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి విద్యార్థులు ఆడిపాడారు. మదర్‌థెరిసా ఇంజనీరింగ్ కాలేజీ, గాయత్రీ డిగ్రీ, పీజీ కాలేజీలు, ట్రినిటి కాలేజీలో బతుకమ్మ వేడుకలు జరిగాయి.

జేఎన్టీయూ కళాశాలలో..

రామగిరి: సెంటనరీకాలనీ జేఎన్టీయూ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఉదయం నుంచే డిపార్ట్‌మెంట్ల వారీగా పోటాపోటీగా బతుకమ్మలు పేర్చారు. విద్యార్థులు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ బతుకమ్మ ఆడారు. కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. డీఈఈ సతీశ్, ఆఫీస్ సూపరింటెండెంట్ రవికుమార్, పరిపాలనాధికారి సుమన్, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సుల్తానాబాద్: శ్రీవాణి కళాశాలలో..

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని శ్రీవాణి విద్యాసంస్థల్లో శుక్రవారం విద్యార్థులు బతుకమ్మ ఆడిపాడారు. శ్రీవాణి విద్యాసంస్థల కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక, డైరెక్టర్ సుష్మ, ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మంత్రి పరామర్శ



పరామర్శిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

మంథని: మున్సిపల్ పరిధి, మండలంలోని వెంకటాపూర్‌లో ఇటీవల పలువురు మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను మంత్రి శ్రీధర్‌బాబు శుక్రవారం పరామర్శించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ సీపతి బానయ్య తల్లి, వెంకటాపూర్ మాజీ ఎంపీటీసీ కుడుదుల వెంకన్న తల్లి అనారోగ్యంతో మృతి చెందారు. కాగ వారి కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు.

రామగిరి మండలంలో..

రామగిరి: మండలంలోని బుధవారంపేట గ్రామానికి చెందిన ఆరెల్లి కొమురయ్య తండ్రి ఆరెల్లి వెంకటిగౌడ్, లద్నాపూర్ గ్రామానికి చెందిన మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ తండ్రి బర్ల శంకరయ్య ఇటీవల మృతి చెందారు. కాగా శుక్రవారం మంత్రి శ్రీధర్‌బాబు వారిని పరామర్శించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతియాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు రొడ్డ బాపన్న, నాయకులు ముస్త్యాల శ్రీనివాస్, కొరుకొప్పుల తులసీరాంగౌడ్, కాటం సత్యం, మట్ట రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

మాజీ మేయర్‌కు సన్మానం

రామగుండం: కరీంనగర్ కార్పొరేషన్‌లో ఒక రూపాయికి అంత్యక్రియలు ప్రకటించి నిరుపేద కుటుంబాల మన్ననలు పొందిన కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్‌ను ఆయన స్వగృహంలో శుక్రవారం స్థానిక కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్ సన్మానించారు. అంత్యక్రియల విషయంలో సంచలనాత్మక పథకాన్ని రూపొందించడంపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని కార్పొరేషన్లలో దీనిపై దృష్టి సారించారు. ఇదే విధానాన్ని రామగుండం కార్పొరేషన్‌లో కొంతకాలం అమలు చేసినప్పటికీ ప్రస్తుతం మరుగునపడిందన్నారు.

సింగరేణి సంస్థ నిధులు కేటాయించడం అభినందనీయం

జ్యోతినగర్: సింగరేణి సంస్థ రామగుండం కార్పొరేషన్ మూడో డివిజన్ మేడిపల్లి గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించడం, శంకుస్థాపన చేయడం అభినందనీయమని కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన ఎమ్మెల్యే ప్రారంభించిన శిలాఫలకం వద్ద ప్రోటోకాల్ ప్రకారంగా స్థానిక ప్రజాప్రతినిధిగా తన పేరు లేకపోవడంపై మాట్లాడారు. మేడిపల్లి ఓపెన్‌కాస్ట్‌తో ఎన్నో రకాలుగా నష్టపోయిన మేడిపల్లి గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని కోరుతూ కలెక్టర్, ఆర్జీ–1 జనరల్ మేనేజర్‌కు వినతిపత్రాలు అందించినట్లు తెలిపారు. పనులకు సంబంధించిన శిలాఫలకాల్లో ప్రోటోకాల్ పాటించలేదని ఆరోపించారు. స్థానిక ప్రజాప్రతినిధి డివిజన్ కార్పొరేటర్‌గా తనపేరు లేకపోవడంపై సింగరేణి అధికారులపై ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తానని ఆయన పేర్కొన్నారు.

సంక్షిప్త వార్తలు

• చికిత్స పొందుతూ వివాహిత మృతి

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని దేవునిపల్లికి చెందిన శివరాత్రి మౌనిక(30)అనే వివాహిత కుటుంబ కలహాలతో గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకోగా శుక్రవారం కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఎస్సై శ్రావణ్‌కుమార్ వివరాల ప్రకారం మానకొండూర్‌కు చెందిన శివరాత్రి రాజుతో మౌనికకు పెళ్లి కాగా భర్తతో దేవునిపల్లిలోని తల్లిగారి ఇంటి సమీపంలో ఉంటున్నారు. కాగా భర్త రాజు తనను 'లావుగా ఉన్నావని, నువ్వు చస్తే వేరే పెళ్లి చేసుకుంటాను' అని వేధించడంతో జీవితంపై విరక్తి చెంది ఈ నెల 1న ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. గమనించిన తల్లి పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమించడంతో కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. మృతురాలి తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతురాలికి ఒక కొడుకున్నాడు.

• కార్మికుల సమస్య పరిష్కరించండి

మంథని: భవన నిర్మాణరంగ శాఖలో నెల రోజులుగా ఏర్పడ్డ సాంకేతిక సమస్య కారణంగా కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సమస్య పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేశ్ కోరారు. లేబర్ కార్యాలయం చుట్టూ కార్మికులు తిరుగుతూ ఇబ్బంది పడుతున్నారన్నారు. లబ్ధిదారులు అనేక పథకాలకు దరఖాస్తులు చేసుకునే విషయంలో అసౌకర్యానికి గురవుతున్నారని, సమస్యపై అధికారులు సమాచారం ఇవ్వడం లేదని వాపోయారు. కార్మికుల సమస్య పరిష్కరించాలని విన్నవించారు.

• శ్రీరాములపల్లి కుంట పరిశీలన

సుల్తానాబాద్: పట్టణంలోని శ్రీరాములపల్లి కుంట నుంచి నీరు వదిలిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని సిఫారసు చేసినట్లు తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి సూచించారు. శుక్రవారం శ్రీరాములపల్లిలో ఉన్న సర్వే నంబర్ 556లో ఉన్న కుంటను ఆయన పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించిన అనంతరం కేసుకు సిఫారసు చేయనున్నట్లు తహసీల్దార్ తెలిపారు.

• చికిత్స పొందుతూ ఒకరు మృతి

ఓదెల: మండలంలోని పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుండ్లపల్లికి చెందిన పెద్దిరెడ్డి కుమార్‌రెడ్డి(48) అనే చికిత్స పొందుతూ మృతి చెందాడు. పొత్కపల్లి ఎస్సై అశోక్‌రెడ్డి కథనం ప్రకారం మేరకు ఈనెల 4న వ్యవసాయ బావి వద్ద కుమార్‌రెడ్డి పురుగుల మందు తాగగా చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. మృతుడి కుమారుడు శ్రీకాంత్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

• ఉపాధిహామీ పనుల తనిఖీపై గ్రామసభలు

జూలపల్లి: మండలంలోని కోనరావుపేటలో శుక్రవారం ఉపాధిహామీ పనుల తనిఖీపై ఏపీవో సదానందం గ్రామసభ నిర్వహించారు. ఎంపీవో అనిల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, ఉపాధిహామీ సిబ్బంది శ్రీకర్, హన్మంతు, ఎఫ్‌ఏ పాల్గొన్నారు.

• ఇసుక అక్రమ రవాణాపై కేసు

మంథని: మండలంలోని విలోచవరం గోదావరి నుంచి మంథనికి ట్రాక్టర్‌లో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే సమాచారంతో తనిఖీ చేయగా అనుమతి లేకపోవడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేశ్ తెలిపారు. ట్రాక్టర్‌ను సీజ్ చేసి డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

• రాజకీయ ప్రయోజనాల కోసమే ఆరాటం

మంథని: అక్రమ వసూళ్ల వ్యవహారంలో కాంగ్రెస్ రాజకీయ ప్రయోజనం కోసమే పాకులాడుతోందని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్, నాయకులు తగరం శంకర్‌లాల్ అన్నారు. మంథనిలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. న్యాయం కోసం బాధితులు కేసు పెడితే పోలీసులు అరెస్టు చేయకుండా అధికార పార్టీ సహకరించిందని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుపై ఆరోపణలు చేయాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ కుట్రలు చేస్తోందన్నారు. బాధితులకు న్యాయం చేయాలన్నారు.

• గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలం చిన్నకల్వలలోని గౌడ సంఘ నూతనంగా కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా గుర్రం సత్తయ్యగౌడ్, ఉపాధ్యక్షుడిగా ఏరుకొండ మొగిలిగౌడ్, డైరెక్టర్లుగా రాజీర్‌గౌడ్, గుర్రం శ్రీనివాస్‌గౌడ్, బండి అంజయ్యగౌడ్, ఎల్లయ్యగౌడ్, పూదరి శ్రీనివాస్‌గౌడ్, బొంగోని చంద్రయ్యగౌడ్‌ను ఎన్నుకున్నారు.

సింగరేణి వార్తలు

ఉచిత ఉపాధి శిక్షణ సద్వినియోగం చేసుకోండి



జీఎం లలిత్‌కుమార్

గోదావరిఖని: జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పారిశ్రామిక ప్రాంత నిరుద్యోగ యువతకు ఉచిత ఉపాధి శిక్షణ అందిస్తున్నట్లు ఆర్జీ–1 జీఎం డి.లలిత్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెండు నెలల వృత్తి శిక్షణ కోర్సులను నిర్వహించనున్నట్లు తెలపారు. 18 నుంచి 28 ఏళ్ల వయసు ఉండి టెన్త్, ఇంటర్, గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అభ్యర్థులు స్థానిక జీవీటీసీలో ఈ నెల 5 నుంచి 8వ తేదీలోగా దరఖాస్తులు అందజేయాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల నుంచి 150 మందిని ఎంపిక చేసి ఫౌండేషన్ ద్వారా నిర్వహించే శిక్షణకు పంపించనున్నట్లు తెలిపారు. రెండు నెలల శిక్షణ పొందిన వారికి ఇదే సంస్థ లేదా ఇతర అనుబంధ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు వివరించారు. అభ్యర్థులకు గోదావరిఖని నుంచి హైదరాబాద్ వరకు ఉచిత బస్సు సౌకర్యం, శిక్షణతో పాటు విడివిడిగా ఉచిత భోజనం, హాస్టల్ సదుపాయం కల్పించనున్నట్లు యాన పేర్కొన్నారు.

వాస్తవ లాభాల్లో వాటా చెల్లించాలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చందర్, టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి

గోదావరిఖని: సింగరేణి కార్మికులకు వాస్తవ లాభాల్లో వాటా చెల్లించాలని కోరుతూ 6న స్థానిక ప్రధాన చౌరస్తాలో నిరసన దీక్ష నిర్వహించనున్నట్లు బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రధాన చౌరస్తాలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణి కార్మికులకు 33శాతం బోనస్ ఇచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు మోసపూరిత మాటలు చెప్పిందని ఆరోపించారు. రాష్ట్రసాధన కోసం తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికుల పాత్ర చాలా కీలకమని, సింగరేణి కార్మికుల సకల జనుల సమ్మె చారిత్రాత్మకం అన్నారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు పెంట రాజేశ్, పాముకుంట్ల భాస్కర్, గాదం విజయ, నడిపెల్లి మురళీధర్‌రావు, పర్లపల్లి రవి, నునె కొమురయ్య, అచ్చె వేణు, నారాయణదాసు మారుతి పాల్గొన్నారు.

ఒకే రోడ్డు.. రెండుసార్లు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2 సింగరేణి యజమాన్యం ఆధ్వర్యంలో గతంలో నిర్మించిన యైటింక్లయిన్‌కాలనీ తెలంగాణ చౌరస్తా నుంచి హనుమాన్ నగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి ఇరుకుగా ఉండడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. గత నెల 24న సాక్షి దినపత్రికలో ఇరుకు రోడ్డుతో ఇబ్బందులు అనే శీర్షికన వార్త ప్రచురితమైంది. దీంతో స్పందించిన కాలనీ కాంగ్రెస్ నాయకులు రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే సింగరేణి యాజమాన్యానికి రోడ్డు విస్తరించాలని సూచించారు. దీంతో గురువారం ఆర్జీ–2ఏరియా సింగరేణి అధికారులు కాలనీ కాంగ్రెస్ నాయకులతో కలిసి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించారు. అదే రోడ్డు విస్తరణ పనులను శుక్రవారం తిరిగి సింగరేణి అధికారులు, కాంట్రాక్టర్, కాంగ్రెస్ నాయకులు కలిసి ప్రారంభించారు. రోడ్డుకు ఒక వైపు ఉన్న స్థలం 18వ డివిజన్‌కు సంబంధించినది, మరో వైపు ఉన్న స్థలం 15వ డివిజన్‌కు సంబంధించినది కావడంతో రెండుసార్లు పనులు ప్రారంభించడంపై నాయకుల మధ్య సమన్వయ లోపం ఉన్నట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. కాగా ఈరోడ్డు ఆర్జీ–2సింగరేణి యజమాన్యం ఆధ్వర్యంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు



పెద్దపల్లిరూరల్: చీకురాయిలో అవగాహన కల్పిస్తున్న ఏవో అలివేణి

పెద్దపల్లిరూరల్: ఆయిల్‌పాం పంటను తక్కువ పెట్టుబడులతో సాగు చేసి ఎక్కువ లాభాలు పొందవచ్చని మండల వ్యవసాయాధికారి అలివేణి అన్నారు. పెద్దపల్లి మండలం చీకురాయి రైతువేదికలో శుక్రవారం రైతులకు ఆయిల్‌పాం సాగుతో కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం పంట సాగుకు ముందుకు వచ్చే రైతులకు ప్రభుత్వం 90శాతం రాయితీ ఇచ్చి ప్రోత్సహిస్తోందన్నారు. ఏఈవో వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎలిగేడు మండల కేంద్రంలో..


ఎలిగేడు: ప్రభుత్వం కల్పిస్తున్న సబ్సిడీని సద్వినియోగం చేసుకుని రైతులు ఆయిల్‌పామ్ పంటసాగుపై దృష్టిసారించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం.ఉమాపతి అన్నారు. మండలం కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం రైతులకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ పంటపై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఓదెల మండలం హరిపురంలో..

ఓదెల: మండల పరిధిలోని హరిపురంలో శుక్రవారం రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయాధికారి భాస్కర్ మాట్లాడుతూ ఎకరాకు 57 మొక్కలు నాటాల్సి ఉంటుందన్నారు. మొక్క పూర్తి ధర రూ.220 కాగా మొక్కకు రైతుమాత్రం రూ.20 డీడీ రూపంలో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

పాలకుర్తి: రైతులు ఆయిల్‌పాం సాగుకు ముందుకు రావాలని పాలకుర్తి మండల వ్యవసాయాధికారి బండి ప్రమోద్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని రాణాపూర్‌లో శుక్రవారం మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఆయిల్‌పాం సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఏవో ప్రమోద్ రైతులకు ఆయిల్‌పాం సాగు విధానం గురించి వివరించారు. గ్రామంలో 8ఎకరాల సాగు చేసేందుకు ముందుకు వచ్చిన రైతులు పందిళ్ల మోహన్‌రెడ్డి, బయ్యపు మల్లారెడ్డిని సత్కరించారు.

పొత్కపల్లి సొసైటీ భవనం.. ప్రారంభానికి ముస్తాబు



ప్రారంభోత్సవానికి ముస్తాబైన గోదాం

ఓదెల: మండలంలోని పొత్కపల్లి సొసైటీ భవనం, గోదాముల పక్కాభవనాలు ప్రారంభోత్సవాలకు ముస్తాబయ్యాయి. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, కరీంనగర్ జిల్లా సొసైటీల చైర్మన్ కొండూరు రవీందర్‌రావు శనివారం వీటిని ప్రారంభిస్తారు. పొత్కపల్లిలో సహకార సంఘం కార్యాలయం, గోదాముల నిర్మాణాలకు రూ.66లక్షలు మంజూరయ్యాయి. ప్రస్తుతం మండలంలోని 22 గ్రామాల రైతుల సౌకర్యార్థం అన్ని హంగులతో నిర్మాణం పూర్తయింది.

జిల్లా కేంద్రానికి పోలింగ్ బాక్సులు

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉన్న పోలింగ్ బాక్సులను శుక్రవారం జిల్లా కేంద్రానికి తరలించారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వాటిని మరమ్మతు చేసేందుకు తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు.